జగనన్న లేఔట్లలోజరిగిన అవినీతిని నిగ్గు తేల్చండి : అసెంబ్లీలో ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : 40 కోట్ల విలువ కలిగిన 3 0.ఎకరాల లేఔట్లలో అవినీతి జరిగిందని అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే ఇంటూరి వెల్లడించారు. సమగ్ర సర్వే నెంబర్లు లేకుండా కందుకూరు జగనన్న కాలనీ లే అవుట్లు ఏర్పరిచారని ,దీనిపై సంబంధిత మంత్రి విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. కందుకూరులో పేదల నివేశ స్థలాలకు సంబంధించి వరాల సాయి నగర్, జగనన్నకాలని లేఔట్లలో భారీ అవినీతి జరిగినట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం శాసన సభలో ప్రస్తావించారు. 30. ఎకరాల లేఔట్లలో 711. ఫ్లాట్లు వేశారని వాటిలో, 500. ప్లాట్లు మాత్రమే లబ్ధిదారులకు ఇచ్చారన్నారు. మిగతా 200. ప్లాట్లు జాడ ఇంతవరకు తెలియలేదని ఆయన ఆవేదన నిండిన హృదయంతో తెలిపారు. పెద్దమొత్తంలో అవినీతి జరిగిన జగనన్న లేవట్లపై తక్షణమే సమగ్ర విచారణకు సంబంధిత శాఖ మంత్రి ఆదేశించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సభలో కోరారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

గురువారం 21, నవంబరు -2024 4 పేజీలు

నకిలీ పట్టాలు సృష్టి..ప్రభుత్వ స్థలాలు దర్జాగా కబ్జా.!

స్థలం విలువ రూ. కోట్లలోనే..ఆన్ లైన్లో విక్రయ యత్నం

విశ్రాంత ఉద్యోగి నిర్వాకం.. చంద్రమౌళి నగర్‌లో భూబాగోతం

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరంలో ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు అక్రమార్కులు డేగల్లా వాలిపోతున్నారు. నకిలీ పట్టాలు సృష్టించి సొంతం చేసుకుని విక్రయించేస్తున్నారు. తాజాగా పౌరసరఫరాల శాఖలో పనిచేస్తూ రిటైర్ అయిన ఓ విశ్రాంత ఉద్యోగి కోట్ల రూపాయల విలువైన భూమికి ఎసరు పెట్టాడు. నకిలీ పట్టాలు సృష్టించి ఏకంగా ఆన్లైన్లో అమ్మకానికి పెట్టాడు. వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు వేదాయపాలెం చంద్రమౌళి నగర్ ఐదో వీధిలో సర్వేనెంబర్ 78/2 లో 42 అంకణాల భూమి ఉంది. అది ప్రభుత్వ భూమి. దానిపై పౌరసరఫరాల శాఖలో పనిచేస్తూ రిటైర్ అయిన విశ్రాంత ఉద్యోగి కన్నేశాడు. రెవెన్యూ శాఖతో సత్సంబంధాలు ఉన్న ఆయన తమ కుటుంబీకుల పేరున నకిలీ పట్టాలు సృష్టించాడు. ఒక్కొక్క ప్లాటు 9 అంకణాల చొప్పున విభజించి మూడు పట్టాలు సృష్టించారు. తన కుటుంబీకుల పేరున మూడు ప్లాట్లకు నకిలీ పట్టాలు పొందాడు. మొత్తం 42 అంకణాలు భూమిని ఆయన కబ్జా చేశాడు. అక్కడ అంకణం సుమారు రెండున్నర లక్షల పై మాటే ఉంటుంది. అంటే ఆయన కబ్జా చేసిన భూమి విలువ సుమారు కోటి రూపాయల పై మాటే. ఫ్లాట్ నెంబర్లు 179 ఏ, 179 బి, 179 సి గా ఆయనే వేసుకున్నాడు.

ఆన్లైన్లో విక్రయానికి యత్నం

ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన ఈ ఘనుడు దానిని ఆన్లైన్లో విక్రయానికి పెట్టాడు. ఈయన సూచించిన అంకణం ధర రూ.2,75000. నెల్లూరు నగరం నడిబొడ్డున అంటూ ఆన్లైన్లో విక్రయానికి పెట్టాడు. ప్రభుత్వ భూమిని అమ్మకానికి పెట్టిన ఘనుడు విశ్రాంత ఉద్యోగి కావడం గమనార్హం. ఈయన గతంలో వైసీపీకి కొమ్ముకాశాడని విమర్శలు ఉన్నాయి.

సమాచార హక్కు చట్టంతో బట్టబయలు

ఈ స్థలం వ్యవహారంలో ఒక వ్యక్తికి అనుమానం వచ్చి ఆ పట్టా ప్లాట్ నెంబర్లు వేసి అందుకు సంబంధించిన రెవెన్యూ రికార్డు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేశాడు. అయితే ఆ భూమికి సంబంధించి ఆ పట్టా నెంబర్లలో ఎలాంటి రెవెన్యూ రికార్డు లేదని రెవిన్యూ అధికారులు ధ్రువీకరించి సమాచారం ఇచ్చారు. దీంతో ఆ విశ్రాంత ఉద్యోగి నకిలీ పట్టాల బాగోతం వెలుగులోకి వచ్చింది. అధికారులు స్పందించి నకిలీ పట్టాలతో కబ్జా చేసిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. కలెక్టర్ ఈ వ్యవహారంపై సమగ్రంగా దర్యాప్తు చేయించాల్సి ఉంది.

రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతంచేస్తాం : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుం టున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ చెప్పారు. బుధవారం కోవూరు మండలంలోని లేగుంటపాడు గ్రామంలో ప్రగతి యువ కేంద్రం రైతు ఉత్పత్తిదారుల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను మరింత అభివృద్ధి చెందడానికి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా పండించిన పంటలను ఎగుమతులు చేయడానికి అవసరమైన మార్కెటింగ్ సౌకర్యాలను కల్పిస్తామని ఆయన చెప్పారు. ప్రభుత్వం నుండి వచ్చే రాయితీల్లో మొదట రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా సేకరించిన పంటలను ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా రైతులు తమకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రగతి యువ కేంద్రంలోని సోలార్ కోల్డ్ రూమ్, సోలార్ డ్రీ హైడ్రేషన్ యూనిట్, కలెక్షన్స్ సెంటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖాధికారి సుబ్బారెడ్డి, నాబార్డ్ డీడీఎం బాబు, మండల ఉద్యానవన శాఖ అధికారి ప్రసన్న, మండల వ్యవసాయ శాఖాధికారి ఇందిరావతి, తహసిల్దార్ నిర్మలానంద బాబు,రైతుఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు గునపాటి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాడు నేడు నిధులు స్వాహా చేసిన కాకాణి

విశాలాంధ్ర-ముత్తుకూరు :సర్వేపల్లి నియోజకవర్గంలో గత ఐదేళ్ల వైసీపీ పాలన జరిగిన నాడు నేడు పండ్లకు సంబంధించి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అవినీతికి పాల్పడ్డాడని జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త బొడ్డేపల్లి సురేష్ నాయుడు ఆరోపించారు. బుధవారం వెంకటాచలం మండలం తిరుమల పాలెం గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో ఐదేళ్ల మాజీ శాసనసభ్యుడు మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నాడు నేడు పనులు పేరుతో కోట్ల రూపాయలు దోచుకొని అంగన్వాడి స్కూల్ కావచ్చు ఎలిమెంటరీ స్కూల్ కావచ్చు వాటి భవనాలు ఎక్కడ కూడా పూర్తిగా నిర్మాణం చేసినటు వంటి పరిస్థితి లేదన్నారు. అయితే నిధులు మాత్రం స్వాహా చేశారని తెలిపారు.నేడు అంగన వాడి స్కూల్ లో వర్షాలు వచ్చినా ఎక్కడ పెచ్చులు ఊడి పోతాయని భయభ్రాంతులకు గురయ్యే విధంగా పిల్లలు అంగన్వాడి స్కూల్లో కూర్చుంటున్నారంటే ఇంతకంటే దురదృష్టం ఇంకొకటి లేదన్నారు. నేడు ఎన్డీఏ కూటమిలో భాగంగా గ్రామ పంచాయతీల్లో ఎక్కడెక్కడ అంగన్వాడి స్కూల్స్ ఉన్నాయా ఎలిమెంటరీ స్కూల్స్ ఉన్నాయా వాటి భవనాల పరిస్థితులు ఏంటి అనేది పరిశీలించి ఎన్డీఏ కూటమి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి వాట్టనీటిల్ని కూడా తొందరలో ప్రభుత్వ పరంగా పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపించడం జరుగుతుందన్నారు. కానీ కూలిపోయే దశలో ఉన్న వాటిని నిర్మించడం లేదా ఖాళీ చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, వెంకటాచల మండల కార్యదర్శి తందూరి శ్రీహరి, సర్పంచి పద్మమ్మ,ఏడుకొండలు, సందూరి పెద్ద మస్తానయ్య, బాలయ్య, కాయల విజయ్, మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

కావలిలో అధునాతన సదుపాయాలతో నగరవనం

కావలికి 10 కిలోమీటర్లలో మరో రెండు నగర వనాలు

ఈ నెలాఖరులో రెండు ప్రారంభానికి సర్వసిద్ధం

విశాలాంధ్ర -కావలి : కావలి పట్టణ ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే నగరవనం ఏర్పాటు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రస్తుతం కావలి అటవీ రేంజ్ లోని కావలి మున్సిపాలిటీ పరిధిలోనే ఉన్న రిజర్వు ఆటవీ ప్రాంతంలోని 125 ఎకరాల్లో నగర వనాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనికి%వా% రూ.2 కోట్లు ఖర్చు చేస్తున్నారు. పట్టణ వాతావరణంలో పచ్చని ప్రదేశంతో కూడిన సౌందర్య వాతావరణాన్ని సృష్టించడం నగరవనాలను అభివృద్ధి చేయడం యొక్క ప్రధాన లక్ష్యం. అలాగే చెన్నై-కలకత్తా జాతీయ రహదారిపై కావలి పట్టణానికి దక్షిణ వైపున 10 కిలోమీటర్లు దూరంలో ఉన్న ముంగమూరు వద్ద ఒక నగర వనాన్ని,, ఉత్తర వైపున 10 కిలోమీటర్ల దూరంలో చేవూరు వద్ద మరొక వనాన్ని ఏర్పాటు చేస్తున్నారు.కేంద్ర పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ 2020-21 నుండి 2024-25 వరకు ఐదు సంవత్సరాల పాటు అమలు చేయడానికి 'నగర వనాల యోజన'ని ప్రారంభించింది.పట్టణ ప్రాంతాల్లో దేశవ్యాప్తంగా 400 నగర వనాలు, 200 నగర వాటికలను అభివద్ధి చేయడం ఈ పథకం లక్ష్యం. మంత్రిత్వ శాఖ 125 ఎకరాల్లో రూ.2 కోట్ల మేరకు నగరవన ప్రాంతాన్ని సష్టించడానికి వన్-టైమ్ డెవలప్‌మెంట్ మరియు నాన్-రికరింగ్ గ్రాంట్‌లను అందిస్తుంది.స్థానిక పారిశ్రామికవేత్తలు, వాకర్స్ క్లబ్‌లు, సీఎస్ఆర్ కింద అంటే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ, అలాగే సీఈఆర్ అంటే కార్పొరేట్ ఎన్విరాన్‌మెంటల్ రెస్పాన్సిబిలిటీ కింద ఉన్న కార్పోరేట్ కంపెనీలను కూడా నగరవానాల అభివద్ధికి నిధులు విరాళంగా ఇచ్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.నగర వనం ఏర్పాటు చేయాలని తలపెట్టిన మేరకు కావలి పట్టణ పరిధిలో ఉన్న రిజర్వు అటవీ ప్రాంతంలోని ఉదయగిరి రోడ్డులో బాపూజీనగర్ ను ఆనుకొని ఉన్న రక్షిత అటవీ ప్రాంతాన్ని ఎంపిక చేశారు. కావలి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె.రామిరెడ్డి పర్యవేక్షణలో ఇక్కడ పనులన్నీ శరవేగంగా పూర్తి చేసుకొని చివరి దశకు వచ్చాయి. ఈ నగరవనం లో యోగా కేంద్రం, వాకింగ్ ట్రాక్‌లు,పిల్లల పార్కు, ఓపెన్ జిమ్, క్యాంటీన్, మినరల్ వాటర్ ప్లాంట్, టాయ్‌లెట్స్ ఏర్పాటు చేస్తున్నారు. అధునాతన సదుపాయాలతో కుటీరాలు నిర్మి స్తున్నారు. ఎకో టూరిజంకు పెద్దపీట వేస్తూ పట్టణ ప్రాంతాల్లో నగర వనాలను అభివృద్ధి చేసేందుకు పట్టణ ప్రాంతాల్లోని భూముల లభ్యత ఆధారంగా

గృహలబ్ధిదారులను ఆదుకోండి - ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :గత ప్రభుత్వ హయాంలో తీవ్రంగా నష్ట పోయిన గృహ లబ్ధిదారులను ఆదుకోవాలని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ హయాంలో పేదోళ్లకు సొంతింటి కల సాకారం పేరుతో దోపిడి జరిగిందని, హౌసింగ్ పేరుతో కాంట్రాక్టర్లకు దోచి పెట్టారన్నారు. అనర్హులను లబ్ధిదారులుగా మార్చి కోట్లాది రూపాయల ప్రజాధనం కొల్లగొట్టారని చెప్పారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇప్పటికీ సరైన గృహ సముదాయం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్లు కట్టిస్తామని చెప్పి మోసం చేశారని గుర్తు చేశారు. ఏ గ్రామానికి వెళ్లినా స్వర్గీయ ఎన్‌టీఆర్ కాలంలో నిర్మించిన ఇళ్లే దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. అవి శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో నష్టపోయిన బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే అర్హులైన వారికి ఇళ్లు కట్టుకునేందుకు తగిన సహాయసహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో దాదాపు వెయ్యి కుటుంబాలు పక్కా ఇళ్ళు లేక పూరి గుడిసెల్లో నివసిస్తున్నాయని, కనీసం కాలువలు లేక మురుగులోనే దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసినట్టు బిల్లులు చేసుకున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుని స్వాహా చేసిన నిధులు రికవరి చేయవలసిందిగా కోరారు.

రైతులంటే ఎమ్మెల్యే సోమిరెడ్డికి ఎనలేని ప్రేమ: గాలి

విశాలాంధ్ర-మనుబోలు : రైతులంటే ఎమ్మెల్యే సోమిరెడ్డికి ఎనలేని ప్రేమ అని మండల కన్వీనర్, ఎం సి చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి తెలిపారు.బుధవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో కాలువ పనులను ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతున్న నేపథ్యంలో కాకాని లేనిపోని విమర్శలు చేయడం సరికాదని అన్నారు. సమయం లేకపోవడంతో టెండర్లు పిలవకుండానే రైతు సంక్షేమం కొరకు కాలువల పనులు మొదలు పెడితే కాక నీకు నిద్ర పట్టక లేనిపోని విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టేందుకు జనవరి వరకు పడుతుందని రైతు సంక్షేమం కొరకు ముందుగా పనులు మొదలు పెడితే కాకా నీకు వచ్చిన నష్టం ఏమిటని ప్రశ్నించారు. సోమిరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ట్రాక్టర్లు పట్టలు స్పేర్స్ అన్ని అందించారని అదే కాకాని వ్యవసాయ శాఖ మంత్రిగా రైతులకు పట్ట ఇచ్చి పాపాన పోలేదని విమర్శించారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణయ్య మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా కాలువ సంబంధించిన పనులు జరుగుతున్నాయని కాకాని ఓర్వ లేకనే అనవసర విమర్శలు చేస్తున్నారని దమ్ముంటే పనుల వద్దకు వస్తే నిగ్గు తెలస్తామని సవాల్ విసిరారు. రాయపాటి కిరణ్ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వం మేము వచ్చి మూడు నాలుగు నెలలు కాకముందే అనవసర సమస్యలు చేస్తున్నారని వైసిపి ఎక్కడ గంగలో కలిసిపోతోందని భయం పట్టుకుందని విమర్శించారు. నిత్యం సోమిరెడ్డి ఆయన కుమారుడు పై విమర్శలు చేయడం సమంజసం కాదని హెచ్చరించారు.ఈ సమావేశంలో సంజీవ నాయుడు, రామిరెడ్డి, కాకర్ల నారాయణ తదితర టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులను పరామర్శించిన మాలేపాటి

విశాలాంధ్ర - దగదర్తి : మండలంలోని చెన్నూరు కు చెందిన కర్రెద్దుల పుల్లమ్మ వెన్నెముక శస్త్ర చికిత్స నిమిత్తం నెల్లూరులోని నారాయణ ఆసుపత్రిలో చేరారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు, దగదర్తి మండల తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు మాలేపాటి సుధాకర్, మాలెపాటి భాను హాస్పిటల్ కు చేరుకొని వారిని పరామర్శించారు. ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి అధైర్య పడవద్దని, మేమున్నామంటూ ధైర్యం చెప్పారు. అలాగే చెన్నూరు కు చెందిన ఎన్ భాస్కర్ రావు వెన్నెముక శస్త్ర చికిత్స నిమిత్తం అదే హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆయనను కూడా పరామర్శించారు. మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని డాక్టర్లను కోరారు.

రక్తదానం చేసిన ఏఎస్ఐ మాల్యాద్రి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :మంగళగిరిలోని ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో ఒక పేషెంట్ కి హార్ట్ సర్జరీ నిమిత్తం అత్యవసరంగా అరుదు గ్రూపు అయిన %యా-జవ% రక్తం అవసరం అని సామాజిక మాధ్యమం (వాట్సాప్) ద్వారా తెలుసుకుని, అసెంబ్లీ బందోబస్తు డ్యూటీలో ఉన్న మాచవరం రెడ్డిపాలెం గ్రామస్థులు, కావలి టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కాకునూరి మాల్యాద్రి రెడ్డి వెంటనే స్పందించి ఎన్ఆర్ఐ హాస్పిటల్‌కి చేరు కుని రక్తదానం చేసారు. మాల్యాద్రి రెడ్డి ది అరుదు గ్రూపు అయినందున ఏ సమయంలో అయినా ఎవరు అడిగినా వెంటనే రక్తదానం చేస్తూ ఉంటారు.ఇలా గతంలో కూడా చాలా సార్లు రక్తదానం చేసారు.ఆపద సమయంలో ఆదుకుని సమయానికి వచ్చి అరుదు గ్రూపు రక్తదానం చేసిన మాల్యాద్రి రెడ్డికి పేషెంట్ తరుపు బంధువులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

కావలిలో అధునాతన సదుపాయాలతో నగరవనం

(**మొదటి పేజీ తరువాయి**) నగరవనాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేసారు. కావలి అటవీ రేంజ్ పరిధిలో ఎకో పార్కు ఏర్పాటుకు అనువుగా ఖాళీగా ఉన్న అటవీ భూమి అందుబాటులో ఉండటంతో కావలి పట్టణంతో పాటు, పట్టణానికి 10 కిలోమీటర్లు దూరంలో మరో రెండు మొత్తం మూడు నగరవనాలు నిర్మాణాలు వేగంగా జరుగు తున్నాయి.

కావలి నగరవనాలు వేగంగా పనులు

కావలి పట్టణ ప్రజలకు నగర వనం అందుబాటులోకి రానుంది. ప్రజల ఆరోగ్యం మానసిక వికాసం కోసం కావలి పట్టణంలో ముస్తాబవుతోంది. ఉదయగరి రోడ్డు ప్రధాన రహదారి పక్కన అటవీశాఖ నిర్మిస్తున్న నగరవనం ప్రకృతిని కాపాడు కోవాలన్న ఉద్దేశం సహా, అడవులపై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో, అటవీ శాఖ వివిధ ప్రాంతాల్లో నగరవనాలను ఏర్పాటు చేస్తోంది. అందులో భాగంగా కావలి పట్టణంలో ఓ నగరవనాన్ని అందుబాటులోకి తెచ్చారు.ప్రస్తుతం ఈ నగరవనం పనులు శరవేగంగా రూపుదిద్దుకుంటోంది. అలాగే ముంగమూరు, చేవూరు ల వద్ద జాతీయ రహదారిపై కూడా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అధునాతన ఆట వస్తువులు, జిమ్, మధ్యలో ఫౌంటేయిన్, అంతర్గత రహదారులు, చుట్టూ కంచె వంటి నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. నగరవనం చుట్టూ 3 కిలోమీటర్ల మేర ప్రధాన మార్గాలను, నగరవనం లోపల అంతర్గత రహదారులను నిర్మించారు. ఒకచోట ప్రవేశిస్తే చుట్టూ తిరిగి వనం లోపలికి వచ్చేలా రహదారులను అత్యంత సుందరంగా ఏర్పాటు చేస్తున్నారు.నగరవనం అవసరాలకు విద్యుత్ స్తంభాలు, రెండు బోర్లు తదితర పనులను పూర్తి చేశారు. వేప, నేరేడు,రావి,కదంబ,ఉసిరి,బాదం,ఎర్రచందనం తదితర 15 రకాల చెట్లు ను వేశారు. వాటికి నీరు అందించడానికి పైప్‌లైన్లు వేసారు, కుళాయిలు వంటివి ఏర్పాటు చేశారు. అటవీ ప్రాంతం కావడంతో చుట్టూ ఫెన్సింగ్ వేయించారు. కావలి లో నగరవనం ఏర్పాటు కావటంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నగరవనం ప్రవేశం మార్గం వద్ద ఆర్చ్‌ని ఆకర్షణీయంగా నిర్మించారు. పక్కనే సెక్యూరిటీ ఉండేందుకు గదిని ఏర్పాటు చేశారు. ఈ పనులన్నీ పూర్తి కావడంతో ఈ నెలాఖరుకు అందుబాటులోకి తీసుకురావటానికి అటవీశాఖ అధికారులు కృషి చేస్తున్నారు.

నగరవనాలకు పర్యాటక శోభ

కనుచూపు మేర పచ్చదనం, అడవిని తలపించే పరిసరాలు, ఆహ్లాద పరిచే చల్లని గాలులు.. కాంక్రీట్ జంగిల్‌లాంటి కావలి పట్టణ ప్రజలకు ఆట విడుపుగా నగరవనం మారనున్నది.సందర్శకుల్ని ఆకర్షించనుంది.వినోద, ఆహ్లాద కార్యక్రమాలకు కేంద్రంగా మారనుంది.కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నగరవన యోజన పథకం కింద కావలిలో నగరవనాన్ని నిర్మిస్తున్నారు.కుటుంబంతో వనభోజనాలకు ఇక్కడికి వచ్చే సదుపాయం కలిగిస్తున్నారు.ఇక్కడ వెయ్యికి పైగా చెట్లు ఉన్నాయి. ఆహ్లాదకరమైన వాతావరణం ఉంది. సెలవు రోజుల్లో మంచి విశ్రాంతి దొరికినట్టుంది. కేవలం ప్రశాంతమైన పరిసరాలే కాకుండా, విద్యార్థులకు కొత్త విషయాలు తెలుసుకునేలా ఏర్పాట్లు చేశారు. చిన్న పిల్లలైతే చక్కగా ఆడుకోవచ్చు. నగర వనంలో 6 కిలోమీటర్ల వాకింగ్ ట్రాక్‌పై నడుస్తూ ప్రకృతిని ఆస్వాదించవచ్చు. ఆట వస్తువులు, జంతువుల బొమ్మలు పిల్లలను ఆకర్షించనున్నాయి. సందర్శకుల్లో సంతృప్తి కనిపించనున్నది. వాకింగ్ చేసుకోవడానికి, చిన్న ఫంక్షన్లు చేసుకోవడానికి, స్కూలు విద్యార్థులు సందర్శించడానికి అనువుగా ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

ఒక్కో నగర వనానికి రూ.2 కోట్లు ప్రభుత్వం ఇస్తుంది. అయితే ఇప్పటి వరకు రూ.1.40 కోట్లు మాత్రమే విడుదల చేసింది. ఈ నిధులతో నగరవనాలను ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విధంగా సిద్ధం చేశారు. మరో రూ.60 లక్షలు విడుదల చేయాల్సి ఉంది. ప్రభుత్వం నగరవనాన్ని నిర్మించడానికి నిధులు మంజూరు చేసింది. నిర్వహణ ప్రజల సహకారంతో చేసుకోవాల్సి ఉంటుంది. వాచ్‌మెన్‌లు, చెత్తా చెదారంలను తొలిగించే సిబ్బంది, మొక్కలు పెంపకం పర్యవేక్షణ, విద్యుత్ బిల్లులు, టాయ్‌లెట్‌లను శుభ్రపరచడం తదితర వాటిని సమర్ధవంతంగా నిర్వహణ ద్వారానే నగరవనాన్ని పరిరక్షించుకోవడానికి సాధ్యపడుతోంది. అందుకే ప్రవేశ రుసుము, ఫంక్షన్లకు ఫీజు, వాకింగ్‌లకు నెలసరి ఫీజు నిర్ణయించనున్నారు.

ప్రజా సేవలో కొత్త ప్రమాణం ..48 గంటల్లో కల్వర్టు పునర్నిర్మాణం

విశాలాంధ్ర-మనుబోలు:ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అక్కంపేట - కురిచర్లపాడు మధ్య రోడ్డు కల్వర్టు కూలిపోయి గ్రామస్థులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంటనే సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.గ్రామస్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సం బంధిత అధికారులను ఆదేశించారు.స్థానిక నాయకుల సహకారంతో, అధికారుల స్పందనతో 48 గంటల లోపే కల్వర్టు పునర్నిర్మాణ పనులు పూర్తి చేసి రోడ్డు మామూలు స్థితికి తీసుకువచ్చారు. ఇప్పుడు అక్కంపేట కురిచర్లపాడు రోడ్డుపై ప్రజలు ఆనందంగా ప్రయాణిస్తున్నారు. గ్రామస్థులు ఈ వేగవంతమైన చర్యకు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డికి, సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

ఎవరి స్వలాభం కోసం పెట్రోల్ బంకు ఏర్పాటు

వందల సంవత్సరాల చరిత్ర కలిగిన మహావృక్షాలు తొలగిస్తారా

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : పది ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో పెట్రోల్ బంకు ఎవరి ప్రయోజనాల కోసం ఏర్పాటు చేయనున్నారని కందుకూరు అభివృద్ధి కమిటీ నాయకులు తోకల వెంకటేశ్వర్లు ప్రజలు కొలతలకు వచ్చిన వ్యక్తులను ప్రశ్నించారు ఎదురుగా ఒక పెట్రోల్ బంకు ఉండగా మరల ఇక్కడ పెట్రోల్ బంకు ఏర్పాటు ఏమిటని ప్రజల నుండి ప్రశ్నలు వస్తున్నాయి బుధవారం సాయం త్రం కొలతలకు అధికారులు ఉద్యోగులు రాగా తోకల వెంకటే శ్వర్లు ప్రజలు ఎక్కడి అన్యాయమని వారిని ప్రశ్నించారు గత ప్రభుత్వ సమయంలో నివేదిక ప్రపోజల్ ఉన్నాయని ప్రస్తుతం ఏర్పాటుకు కొలతలకు వచ్చామని సదరు వ్యక్తులు పేర్కొన్నారు రెవిన్యూ వారికి ఆదాయం లేదా పదిమంది ప్రజలు ఉండే ప్రాం తంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేస్తారా పెట్రోల్ బంకు ఏర్పాటుకు వందల సంవత్సరాల చరిత్ర ఉన్న మహా వృక్షాలను తొలగిస్తారా అని ప్రజలు ప్రశ్నించారు. గతంలో రెవెన్యూ భవనం నిర్మాణం కోసం ప్రయత్నించిన సమయంలో ఆనాటి ప్రజా సంఘాలు వామపక్షాలు అడ్డుకోవడంతో నిలిచిపోయింది మరల ప్రస్తుతం పెట్రోల్ బంకు ఏర్పాటు కోసం ప్రయత్నాలు స్వాగతం మరలా చెట్లకు ముప్పు రావడం ప్రజలకు ఆవేదన కలిగిస్తుంది అసలు ఎప్పుడు ప్రపోజల్ జారీ చేశారు ఎవరి ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు నిర్వహణ జరగనుంది అనే వాస్తవాలను ప్రజలకు బహిరంగంగా వివరించాలని కందుకూరి నియోజకవర్గ అభివృద్ధి కమిటీ ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా పచ్చిపాల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -మనుబోలు:తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి జన్మదిన వేడుకలు మనుబోలు లోని ఆయన నివాసంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ముందు రోజు నుండే గ్రామంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ఆయన అనుచరులు ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. యువనేత రామన్న మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆ దేవున్ని ప్రార్థించారు. అదేవిధంగా అంబేద్కర్ నగర్లో ఆయన అనుచరులు 50 మంది నీరు పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామిరెడ్డి, సాని వెంకటరమణయ్య, రమేష్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రాయపాటి కిరణ్ ,అంకయ్య గౌడ్,వెమూరు శ్రీనివాసులరెడ్డి, శివుడు రాజా, చింతల వెంకటేశ్వర్లు, చెంచు రామయ్య, సురేష్, శ్రీకాంత్ రెడ్డి, రామిరెడ్డి యూత్ మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు కార్యకర్తలు, పాల్గొని పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేశారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

మండల ప్రజలకు డాక్టర్ గోపినాథ్ సూచన

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గోపీనాథ్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాల్లో విష జ్వరాలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయని, దోమల వల్ల వచ్చే విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి,ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. దోమ కాటు వల్ల వచ్చే మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు మండలంలో అధికంగా ఉన్నాయన్నారు. కలుషితమైన తాగునీరు త్రాగడం వలన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొవలన్నారు.ప్రజలు దోమ కాటు బారిన పడకుండా దోమతెరలు వాడాలన్నారు.డిసెంబర్ వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర - ఉలవపాడు :57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గత కొన్ని రోజులుగా జరిగిన వివిధ రకాల కంపిటేషన్‌లో పాల్గొని అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సుమారు 90 బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా గ్రంథాలయ భవన దాత కోటిరెడ్డి.సుచరిత వారి కుమారులు కోటిరెడ్డి సుదేశ్ రెడ్డి, ఉలవపాడుఎంఈఓ కె.శివ నాగేశ్వరరావు పాల్గొన్నారు. పిల్లలను ఉద్దేశించి సుచరితా రెడ్డి మాట్లాడుతూ చదువు అనేది జీవిత గమనాన్నే మార్చివేయగల మహా శక్తి గల ఆయు ధమని అలాంటి చదువును నిర్లక్ష్యం చెయ్యకుండా ఉపయోగించుకుంటే సమాజంలో మిమ్మల్ని తల ఎత్తుకొని తిరిగేలా చేస్తుందన్నారు. సుదేశ్ చంద్రా రెడ్డి, శివ నాగేశ్వరరావు కూడా పిల్లలకు మంచి సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మొత్తం 80 బహుమతులు అందజేశారు.ఈ బహుమతులన్నీ స్వర్గీయ కోటిరెడ్డి జయచంద్రా రెడ్డి జ్ఞాపకార్థం వారి ధర్మ పత్ని కోటిరెడ్డి సుచరితా రెడ్డి, వారి కుమారులు సుదేశ్ చంద్రా రెడ్డి స్వయంగా వారి చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచుటకే పోటీ పరీక్షలు :గ్రంథాలయాధికారి నారాయణ రావు

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల కేంద్రమైన మర్రిపాడు శాఖ గ్రంథాలయంలో ఈనెల 14న ప్రారంభమైన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పుస్తక ప్రదర్శన, పోటీ పరీక్షలకు విశేష స్పందన లభించింది. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ కేజీబీవీ, ఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల నుండి 60 మంది విద్యార్థులు పోటీపరీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే పోటీ పరీక్షల లక్ష్యమని తెలియజేశారు.సకాలంలో విద్యార్థులను పంపి సహకరించిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయి నులు పద్మ సాయి కల్పన,ఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయిను లు ఆదిలక్ష్మి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

వరిపంటలో వేరుతెగుళ్ల నివారణకు చర్యలు

విశాలాంధ్ర-ముత్తుకూరు:మండలంలోని లింగాయ పాలెం, పంటపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ అధికారి జోష్నారాణి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇందుకూరుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ .రాజకుమార్ లింగాయపాలెం గ్రామంలో పాల్గొన్నారు. ఏడిఏ రాజ్ కుమార్ గ్రామంలో వరి పంట సాగు పద్ధతి పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వరి పంటలో నేల ద్వారా సంక్రమించే వేరుకుళ్ళు తెగుళ్లను నివారించడానికి రెండు కిలోల సుడోమోనాస్ జీవ శిలీంద్ర నాశనని100 కిలోల పేడ ఎరువుతో కలిపి 15 రోజులు నీడలో మగ్గ పెట్టి ఎకరా పొలంలో తేమ వున్నప్పుడు చల్లు కోవాలని సూచించారు. వరి కిలో విత్తనానికి రెండు గ్రాముల కార్బెడిజం మందుతో విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక టిడిపి నాయకులు ఆలూరు విష్ణువర్ధన్ రావు, రైతులు, బిఏఏలు ప్రసన్న కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

వికలాంగ పెన్షన్‌పై ఎంపీడీవోకు ఫిర్యాదు

విశాలాంధ్ర- వరికుంటపాడు: వైసీపీ ప్రభుత్వంలో వికలాంగుడు కాకపోయినా వికలాంగ పెన్షన్ ద్వారా లబ్ధి పొందుతున్న మండలంలోని పాపన్న గారి పల్లి గ్రామానికి చెందిన తెలనాకుల సత్య నారాయణ తండ్రి శ్రీరాములు అని అతను వికలాంగుడు కాదని ద్విచక్ర వాహనం నడపటం, అన్ని పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని అదే గ్రామానికి చెందిన గంగవరపు శ్రీనివాసులు వరికుంటపాడు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు.

వ్యవసాయశాఖ సలహాలు పాటించండి :ఆత్మ పిడి. డాక్టర్ శివ నారాయణ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: రైతులు వ్యవసాయశాఖ సలహాలు, చూచనలు పాటించాలని నెల్లూరు జిల్లా ఆత్మ పిడి డాక్టర్ జి. శివనారాయణ అన్నారు.బుధవారం వలేటివారిపాలెం మండలంలోని పోకూరులోని రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా ఆత్మ పిడి డాక్టర్ శివ నారాయణ, నెల్లూరు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఈ శైలజా కుమారి పాల్గొన్నారు .ఈ సందర్భంగా డాక్టర్ జి శివ నారాయణ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ వారి సలహాలు పాటించకుండా విచ్చలవిడిగా ఎరువులు పురుగుమందులు వాడటం వలన వ్యవసాయంలో సాగు ఖర్చు పెరిగి మిత్ర పురుగులు నశించి పంటలు దిగుబడును తగ్గిపోయే అవకాశం ఉందన్నారు రైతులు దీని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ శాఖ వారి సలహాలు సూచనలు తీసుకోవాలని సూచించారు అలాగే సాంకేతిక పద్ధతులు పై అవగాహన పెంచుకోవాలని తెలిపారు రైతులందరూ క్రమీపి తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడకం పెంచాలని రైతులకు సూచనలు ఇచ్చారు అలాగే జిల్లా వనరుల కేంద్రం నుండి వచ్చిన వ్యవసాయ అధికారిని ఈ.శైలజా కుమారి మాట్లాడుతూ మినుము పంటలో సమగ్ర సస్యరక్షణ గురించి

వివరించారు అలాగే ఈ వర్షాలకి తెగుళ్లు మరియు పురుగులు ఎక్కువ ఆశిస్తాయి ముఖ్యంగా లద్దె పురుగు నివారణకు ఎకరాకు పది లింగా కర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకొని తూర్పు ఉదృతిని నివారించాలి అలాగే గ్రుడ్ల సముదాయలను ఏరి వెయ్యాలి ఎకరాకు ఎన్ పి వి 200 ఎంఎల్ ఈ ద్రావణం సాయంకాలం సమయంలో పిచ్చికారి చేసుకోవాలని సూచించారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు పొలంలో విషపు ఎర్రలు వెదజల్లుకోవాలని తెలిపారు ఎకరాకు మోనోక్రోటోఫాస్ 500 ఎంఎల్ లేదా క్లోరి పైరిఫాస్ 500 ఎంఎల్ ఐదు కిలోల తౌడు మరియు అరకిలో బెల్లం సరిపడే నీటిలో కలిపి చిన్న ఉండలుగా చేసి సాయంత్రం సమయంలో పొలం మొత్తం వెదజల్లాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి శ్రీకాంత్ రెడ్డి, ఉద్యానవన సహాయకులు ఖాదర్‌భాషా, రైతులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు సస్య రక్షణపై అవగాహన

విశాలాంధ్ర-ఉలవపాడు :మండల పరిధిలోని కె రాజుపాలెం గ్రామ శిక్షణా కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారి బి. జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ నెలలో మామిడిపూత రావడానికి తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలు మరియు యాజమాన్యం పద్ధతులు గురించి వివరించారు.ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్, తైవాన్ స్ప్రేయర్, మినీ ట్రాక్టర్ 50శాతం రాయితీకి అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మామిడి రైతులు ఉద్యానవన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అంకభూపాలపురంలో జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని అంక భూపాలపురం గ్రామంలోని ఎస్టీ యానాది సంఘంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం తెలుగు దేశం పార్టీ యువ నాయకులు పెగడ మోహన్ కుమార్‌ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాలు గురించి యానాదులకు వివరించి తన సొంత ఖర్చులతో అంక భూపాలపురం యానాదులకు టీడీపీ సభ్యత్వం చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యులు బక్కమంతల ప్రసాద్ పెగడ ముసలయ్య పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

విశాలాంధ్ర-కావలి :డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి శంకులవారి తోటలోని మూడు అంగనవాడి కేంద్రాలలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం జరిగింది. ఈకార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, సామా జిక కార్యకర్త మాలకొం డారెడ్డి,అంగనవాడీ టీచర్లు రాజ్యలక్ష్మి, రుక్మిణీ, పద్మావతి, బాలలు, గర్భవతులు, బాలింతలు, కిషోర బాలికలు పాల్గొన్నారు. ఈసం దర్భంగా నిర్వహకులు మనోహరరెడ్డి, తాతిరెడ్డి, మాల కొండారెడ్డి మాట్లాడుతూ బాలల సంక్షేమం,బాలల హక్కులకు సంబం ధించిన అంతర్జాతీయ చట్టం పునాదిగా బాలల మనుగడ, విద్య, రక్షణ, అభివృద్ధి, ఆరోగ్యం, శ్రేయస్సు, వివక్ష రహితం, భ్రూణ హత్యల నివా రణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన,బాలల అక్రమ రవాణా నిర్మూలన మరియు సురక్షితమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. అనం తరం ఐరన్ సిరపులు ,పౌష్టికాహారం పంపిణీ చేశారు.

పుచ్చలపల్లి సుధాకర్ రెడ్డి పరామర్శించిన హ్యాపీ సేవా సంస్థ బాధ్యులు

విశాలాంధ్ర- కావలి రూరల్:కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల రిటైర్డ్ ఆఫిస్ సూపరిండెంట్ పుచ్చలపల్లి సుధాకర్ రెడ్డిని బుధవారం హ్యాపీ స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు ఘనీ భాష తాళ్లపాలెంలో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన టీవల అనారోగ్యానికి గురి కావడంతో వైద్య సేవలు పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా, సంస్థ సలహాదారులు చెవూరు. ప్రభయ్య లు వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా, హ్యాపీ సేవా సంస్థ సలహాదారులు చెవూరు. ప్రభయ్య ఉన్నారు.

ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు రుణపడి ఉంటాం : పొదిలి రాము

విశాలాంధ్ర -కొండాపురం : ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యులు కాకర్ల సురేష్ అసెంబ్లీ సమావేశంలో మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ కమ్యూనిటీస్ వారికి మా నియోజకవర్గంలో 78 సంవత్సరాల స్వాతంత్ర్యంలో ఇప్పటికి సొంత స్థిర నివాసాలు లేవని తెలియజేశారు.ఎమ్మెల్యే దృష్టికి ప్రత్యక్షంగా కలిగిరి.కొండాపురం మండల పర్యటనలో మండల అన్ని మండలాల పర్యటనలో సార్ ఇప్పటికీ మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాస్ కులాల వారికి స్థిర నివాసాలు లేవు చిన్న చిన్న పూరిల్లులు చిన్న చిన్న డేరా పట్టలు పైన వేసుకుని జీవనం సాగిస్తున్నారు ఎమ్మెల్యే ప్రత్యక్షంగా చూశారు ఖచ్చితంగా మీకు న్యాయం చేస్తానని చెప్పారు.ఆ విషయాన్ని అసెంబ్లీలో మాటలాడినందుకు చాలా సంతోషంగా ఉందని శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

సమన్వయంతో పనిచేయండి

విశాలాంధ్ర- కావలి రూరల్: సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను, ప్రభుత్వ కార్యక్రమాలనుముందుకు వెళ్తూ విధి నిర్వహణ సాగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా సిబ్బంది కృషి చేయాలని పశుసంవర్ధక శాఖ కావలి సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్ మల్లారెడ్డి సూచించారు. బుధవారం కావలి మండల పరిషత్ కార్యాలయంలో డిడి మల్లారెడ్డి అధ్యక్షతన, కావలి ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో అన్ని పంచాయతీల కార్యదర్శులు, ఎనిమల్ హస్బండ్రీ సిబ్బంది (ఏ హెచ్ ఎల్) లతో రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా డిడి మల్లారెడ్డి మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖకు చెందిన సిబ్బంది తమ శాఖ పరిధిలోని పశు గణన , యాక్సివేషన్ చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలైన హౌస్ హెూల్డింగ్ సర్వే చెయ్యాలని డిడి మల్లారెడ్డి సిబ్బందికి సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలను నూరు శాతం సాధించాలని కోరారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల పంచాయితీ కార్యదర్శులు, ఏహెచ్ఎల్‌లు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న విద్యార్థులు

విశాలాంధ్ర- కావలి:కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో బుధవారం ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు కావలి పట్టణంలోని డాక్టర్ కిశోర్ రత్నం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాల విద్యార్థులు హ్యాండ్స్ టు హ్యాపీ నెస్ ద్వారా చేయూతనందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కిశోర్ రత్నం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, పాఠశాల అధ్యాపకులు, వాసవి వనిత లెజెండ్స్ కావలి జోన్ చైర్మన్ కామాక్షి, సంయుక్త సేవా సంస్థ గౌరవ సభ్యుడు ఎమ్.చంద్రశేఖర్, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కిశోర్ రత్నం ఇంగ్లీష్ మీడియం పాఠశాల అధ్యాపకులు మాట్లాడుతూ రత్నం స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కిశోర్ సంస్థలు పిల్లలు సేవచేయుటను పెంపొందించుటలో భాగంగా హ్యాండ్స్‌టు హ్యాపీనెస్ ద్వారా పిల్లలకు సేవా గుణాన్ని నేర్పిస్తున్నారని తెలిపారు. నేడు సంయుక్త సేవా సంస్థ సంరక్షణలోని 32 మంది పిల్లలకు నిత్యావసర వస్తువులు అందజేసినట్లు తెలిపారు.

పేదలకు పక్కా గృహాలు నిర్మించండి ఎమ్మెల్యే కాకర్ల

విశాలాంధ్ర -ఉదయగిరి : అర్హులైన ప్రతి పేదకు గృహాలు నిర్మించాలని స్థానిక అసెంబ్లీలో కాకర్ల సురేష్ గళం విప్పారు, మౌలిక వసతులే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయాలని అభ్యర్థించారు. బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ పేదలు ఎక్కువగా ఉండే నియోజకవర్గం ఉదయగిరి అని, కనీస మౌలిక వసతులకు నా నియోజకవర్గ ప్రజలు నోచుకోలేదని, నియోజకవర్గంలోని పేదలకు గత ప్రభుత్వం 7049 ఇళ్లకు అనుమతులు ఇస్తే 642 ఇళ్ళను మాత్రమే, అంటే కేవలం 9% పూర్తి చేశారని, వీటిలో ఆప్షన్ 3 ద్వారా 1616 ఇళ్ల నిర్మాణం కొరకు కాంట్రాక్టర్లకు అప్పగించగా కేవలం 26 ఇళ్ళను (1.5%) మాత్రమే నిర్మించి ఇచ్చారని, ఇప్పటికీ చాలామంది సరైన ఇల్లు లేక వర్షం వస్తే నీటిలో మునిగే ఇళ్లలో కాలం వెల్లదీస్తున్నారని తెలిపారు.వెనుకబడిన ఉదయగిరి నియోజక వర్గంలోని ఎనిమిది మండలాల్లో ఫ్లోరైడ్ సమస్యను, త్రాగునీటి సమస్యను అధిగమించేందుకు గత టిడిపి ప్రభుత్వంలో ఎన్టీఆర్ సృజల స్రవంతి పథకం ద్వారా 8 మండలాలలో 8 మదర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి సురక్షిత జలాన్ని ప్రజలకు అందించాలని చూశారు. కానీ వాటిలో ఒక్క మండలంలోని మదర్ ప్లాంట్ ద్వారా మాత్రమే ఒకటిన్నర సంవత్సరం త్రాగునీరు అందించడం జరిగినది. అనంతరం ఏర్పడిన గత ప్రభుత్వం పూర్తిగా ఎన్టీఆర్ సృజల స్రవంతి పథకాన్ని విస్మరించి అన్ని ప్లాంటులను నిర్వీర్యం చేసినదని, తద్వారా 30 వేల కుటుంబాలకు అందించాల్సిన త్రాగునీరు అందక ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వం మౌలిక వసతులైన త్రాగునీరు, పక్కాఇల్లుపై దృష్టి సారించాలని సభాపూర్వకంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని అభ్యర్థించారు.

నాటు బాంబు పేలి.. ఆవుకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర -మనుబోలు: మండలంలోని మడమనూరు అటవీ ప్రాంతంలో నాటు బాంబు పేలింది. అడవి పందుల కోసం పెట్టిన నాటు బాంబును ఆవు మేత మేస్తూ కొరికింది. దీంతో ఈ మూగ జీవి నోరు చీలిపోయింది. గ్రామస్తుల కథనం మేరకు వివరాలను ఉన్నాయి. మడమనూరు గ్రామానికి చెందిన అనింగి ద్వారకయ్య అనే రైతుకు పశువులు ఆవులున్నాయి. దగ్గర్లో ఉన్న అడవికి రోజులానే బుధవారం మేతకు వెళ్లాయి. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పశువులు మేతమేస్తుండగా ఆవు అడవి పందులకు పెట్టిన నాటుబాంబును కొరికింది. క్షణాలలో నాటుబాంబు పేలి ఆవు దవడ చీలిపోయింది. అక్కడే పశువులు మేపుతున్న దాని యజమాని ద్వారకయ్యబాంబు శబ్దానికి హడాలి పోయాడు. తేరుకుని పరిశీలించగా ఆవు దవడ కాస్త రక్తంకారుతూ చీలిపోయి కనిపించింది.నోరులేని మూగజీవానికి ఈ ప్రమాదం పలువురుని కలిచివేసింది. వెంటనే రైతు ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.ఈ ఘటన మడనూరులో సంచలనం సృష్టించింది.ప్రతి నిత్యంమడమనూరు నుంచి పలువురు వేటగాళ్లు అడవిపందుల కోసం మడమనూరు అడవిని జల్లేడు పడుతుంటారు.వారిని గుర్తించి చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మనుషులు కూడా నాటుబాంబులకు బలయ్యే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు.

శిథిలావస్థ బిల్డింగ్‌లో అంగన్వాడి చిన్నారులు.!

విశాలాంధ్ర-కావలి రూరల్: కావలి మండలం తుమ్మలపెంట పంచాయతీ మోర్లవారి పాలెంలో అంగన్వాడి సెంటర్ శిథిలా వ్యవస్థలో ఉన్న భవనంలో నిర్వహిస్తున్నారు. చిన్నారులు ఆ పాడుబడిన కూలెందుకు సిద్ధంగా ఉన్న ఆ భవనంలో అభ్యసిస్తున్నారు. పాలకులు కనీసం ఆ చిన్నారుల పరిస్థితిని గమనించకపోవడం విశేషం. అభం శుభం తెలియని చిన్నారులు కులేందుకు సిద్ధంగా ఉన్న భవనంలో బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ఐసిడిఎస్ శాఖ సంబంధిత అధికారులు కనీసం ఈ బిల్డింగు దుస్థితిపై దృష్టి సాధించకపోవడం విచారకరం. ఏదైనా ప్రమాదం జరిగితే ఆ చిన్నారుల ప్రాణాలకు ఎవరు సమాధానం చెబుతారు. అంగన్వాడి సెంటర్ కు బిల్డింగ్ లేకపోతే అద్దె చెల్లించి మంచి భవనంలో చిన్నారులను విద్య బోధన చేయాలి. జీతాల కోసం అంగన్వాడి సిబ్బంది ప్రయత్నిస్తున్నారు తప్ప ఆ చిన్నారుల ప్రాణాలు గురించి పట్టించుకోవడంలో ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. చిన్న విపత్తు సంభవిస్తే శిథిలావస్థలో ఉన్న చిన్నారుల పరిస్థితి దృష్ట్యా పాలకులు, అధికారులు దృష్టి సారించాలి.

పశువులకు వచ్చే సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలి : జెడి

విశాలాంధ్ర- విడవలూరు: పశువులు గొర్రెలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జెడి డాక్టర్ రమేష్ నాయక్ అన్నారు రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం బుధవారం విడవలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో పలువురు వెటర్ని డాక్టర్లు పేదోడల ఉత్పత్తి పథకం పై సలహాలు సూచనలు ఇచ్చారు పశువులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు డాక్టర్లు రామయ్య రామయ్య సోమయ్య సులోచన సబ్బుని నాగేంద్రబాబు తెలుగుదేశం నాయకులు పాశం శ్రీహరి రెడ్డి బెజవాడ గోవర్ధన్ రెడ్డి ఎస్ సత్యం రెడ్డి పారా సిబ్బంది గోపాలమిత్ర పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో ముద్దాయికి 20 ఏళ్లు జైలు శిక్ష : రూ.20000 జరిమానా

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేసి ముద్దాయిలకి కఠిన శిక్షలు పడేలా చేస్తున్న యస్పి జి కృష్ణకాంత్. కొడవలూరు మండల పరిధిలోని మిక్లింపేట లో జరిగిన పోక్సో కేసులో ముద్దాయికి 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ.20000 పోక్సో కోర్టు జడ్జి జరిమానా విధించారు. మహిళలు, చిన్నారుల పై అత్యాచారం, వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా యస్పి ఆదేశాల మేరకు, ముద్దాయిలకి కఠిన శిక్షలు పడేలా చేస్తున్న నెల్లూరు పోలీసులు. బాధితులకు, ఫిర్యాదుదారులకు ఖచ్చితమైన న్యాయం జరిగేలా సాక్ష్యాధారాలను సేకరించి, నేర నిరూపణ చేస్తున్న జిల్లా పోలీసులు. జిల్లా పోలీసుల విశేష కృషి వల్ల ఇప్పటికే చాలా కేసులలో నేరస్థులకు శిక్షలు పడుతున్న వైనం2020ఫిబ్రవరి 20న కొడవలూరు మండలములోని మిక్లింపేట గ్రామానికి చెందిన ఉప్పు రవికుమార్ అనే వ్యక్తి, అదే గ్రామంలో వారి ఇంటి ప్రక్కన కాపురముంటున్న 4 సంవత్సరాల పాపను ఆడించు కొంటూ,తన ఇంటి లోనికి తీసుకొని వెళ్లి మైనర్ బాలికపై అత్యాచారం చేసాడు.బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొడవలూరు స్టేషన్ నందు కేసు నమోదు చేశారు.తగిన సాక్ష్యాలను పొందుబరచగా ప్రాసిక్యూషన్ వారు నేరం రుజువుచేయడంతో మంగళవారం సాయంత్రం పోక్సో కోర్టు వారు ముద్దాయికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 20000 జరిమానా విధించారు.ఈ కేసును అప్పటి నెల్లూరు రూరల్ డిఎస్పీ రాఘవరెడ్డిదర్యాప్తుచేసి చార్జ్ షీట్ దాఖలు చేసినారు. తదుపరి ప్రస్తుత ఎస్ఐపి(శీనివాసులురెడ్డి సాక్ష్యాలను పొందుపరిచారు. ముద్దాయి పేరుఉప్పు రవికుమార్(20) తండ్రి లేట్ రాఘవులు, మిక్లిం పేటగ్రామం, కొడవలూరు మండలం. ఉంటున్నారు. ఈ కేసును జిల్లా పోక్సో కోర్టు జడ్జి సిరిపిరెడ్డి సుమ విచారణ పూర్తి చేసి నేడు ముద్దాయికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 20,000 జరిమానా విధించారు.ఈ కేసులను వాదించడంలో ప్రతిభ కనపరిచిన స్పెషల్ పిపి డి.శైలజ రెడ్డిని, కేసు విచారణ, సాక్ష్యాలు పొందుబరచడంలో ప్రతిభ కనపరిచిన విచారణ అధికారి డిఎస్పి రాఘవరెడ్డిని,మానిటరింగ్, పోక్సో కోర్ట్ లైజన్ ఆఫీసర్,భాస్కర్ రావు, సాక్షులను కోర్టులోహాజరుపరచి ప్రాసక్యూషన్‌కు సహకరించినకానిస్టేబుల్ వెంకటేశ్వర్లు కొడవలూరు పోలీస్ స్టేషన్వారిని యస్పిఅభినందించారు.

రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డిని కలిసిన ఆదాల

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట పార్లమెంట్ సభ్యులు, తిరుపతి, చిత్తూరు జిల్లాల వైసిపి అధ్యక్షులు,శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి నెల్లూరు పర్యటనకు విచ్చేశారు.ఈ సందర్భంగా వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి నివాసంలో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు, మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని కలసి అభినందించారు.

సన్నపు రెడ్డి సురేష్ రెడి ప్రమాణ స్వీకారానికి హాజరుకాండి

విశాలాంధ్ర-మను బోలు: సింహపురి ముద్దుబిడ్డ, నిరంతరం ప్రజాసమస్యలపై పోరాట యోధులు, కార్యకర్తల పట్ల దైవం ప్రేమ అభిమానాలతో పలకరించే నాయకులు, చిన్నతనం నుండి దేశం కోసం, ధర్మం కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకులు ప్రియతమ నేత భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ఆర్టీసీ రీజనల్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా గురువారం ప్రమాణస్వీకారం హాజరు కావాలని బిజెపి జిల్లా నేత బోలా శీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న ఉదయం 9 గంటల 30 నిమిషాలకు రీజినల్ చైర్మెన్‌గా సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారు.ముందుగా నెల్లూరు విఆర్‌సి కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించి అనంతరం ఆర్టీసీ భవన్‌లో పదవి బాధ్యతలు స్వీకరిస్తారు, కావున అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

సోషల్ మీడియా కార్యకర్తలకు భరోసా ఇచ్చిన బుర్రా

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :అక్రమ అరెస్ట్ గురైన కందుకూరు నియోజకవర్గ సోషల్ మీడియా కో-కన్వీనర్ అయూబ్‌ఖాన్‌పఠాన్‌ను కలిసి అరెస్ట్‌కు సంభదించిన విషయాలకు తెలుసుకున్న కందుకూరు నియోజక వర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అక్రమ నిర్భంధాలు, అరెస్టులకు గురవుతున్న సోషల్ మీడియా కార్యకర్తలకు మరింత అండగా ఉండేందుకు మాజీ ముఖ్యమంత్రి,జగన్ ఆదేశాలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అక్రమ నిర్భంధాలకు గురవుతున్న సోషల్ మీడియా కార్యకర్తలకు న్యాయ సహాయం కల్పిస్తున్నామన్నారు.

స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: హైస్కూల్ప్లస్లలోఇంటర్మీడియట్ ను బోదించేందుకు. స్కూల్ అసిస్టెంట్ లకు ప్రమోషన్లు ఇచ్చి పూర్తి స్థాయిలో పీజీటీ లను ఏర్పాటు చేయాలని శాసన మండలిలో ప్రభుత్వాన్ని కోరినఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలల్లో ఏర్పాటు చేసిన హైస్కూల్ ప్లస్‌లు బలోపేతం కావాలంటే , పేద పిల్లలకు నాణ్యమైన ఇంటర్మీడియట్ విద్య అందాలంటేతప్పనిసరిగా పిజిటి హోదాతో పని చేసే పూర్తి స్థాయి అధ్యాపకులు అవసరం ఉంది. కాబట్టి సంబంధిత మానేజ్మెంట్ స్కూల్స్‌లోని స్కూల్ అసిస్టెంట్స్‌కు ప్రమోషన్లు కల్పించి పూర్తి స్థాయి పిజిటిలను ఏర్పాటు చేయాలని కోరారు ప్రభుత్వ ఉద్యోగు లకు టీడీపీ తమ మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే 23% కంటే తక్కువ లేకుండా ఐఆర్ ని ప్రకటించాలని కోరారు.

డాబాలపై పోలీసుల ఆకస్మిక దాడులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నేర నియంత్రణ చర్యలు, అసాంఘీక కార్యకలాపాల అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా, యస్పి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా డాబాలను మంగళవారం రాత్రి 10 గంటలకు సమయంలోఆకస్మిక తనిఖీలు చేపట్టిన నెల్లూరు పోలీసులు.హెూటళ్లు, డాబాల్లో మద్యం విక్రయించడం, అనుమతించడంబహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నిషేధం. బహిరంగంగా మద్యం సేవిస్తూ, బెదిరింపులకు, ఆకతాయి చర్యలకు పాల్పడే వారందరినీ గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించి, కేసులు నమోదు చేయడం, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరిగింది అలాగేఅక్రమ మద్యం నియంత్రణ %ఉ% ఎన్ఫోర్స్మెంట్ వర్క్‌లో భాగంగా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ఆకస్మిక తనిఖీలు చేపట్టి జిల్లా వ్యాప్తంగా ఉన్న డాబాలలో ఏకకాలంలో ముమ్మరంగా నెల్లూరు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈనేపథ్యంలో జిల్లాలో ఎక్కడా డాబాల్లో మద్యం వినియోగానికి అనుమతిలేకుండాయస్పిఆదేశాల మేరకు పోలీసులు గట్టి చర్యలు తీసుకున్నారు. ప్రతీ డాబాను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు తావులేదని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి చట్ట విరుద్ధ కార్యక్రమాలను నిర్వహిస్తేకఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలను అరికట్టాలంటే ప్రజల నుండి సహకారంఅవసరమని.ఏదైనా సమాచారం ఉంటే దగ్గర ఉన్న పోలీస్ వారికి లేదా 112 కిడైల్ చేసి సమాచారంఅందించాలనికోరారు.సమాచారంఅందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.